## అంతా చీకటి

అంతకుముందే వచ్చి కూర్చుని దానికి అలవాటు పడ్డవాళ్ళకి మాత్రం లోపలంతా... ఇలాంటి వాళ్ళకి ఎదురుగా ఉన్న తెల్లని సినిమా కనిపిస్తుంది. అప్పుడే థియేటర్‌లోకి ప్రవేశించిన వాళ్ళకి గ్రుడ్డితనం అంటే ఎలా ఉంటుందో తెలుస్తుంది. ఆ తడుముకోవడంలో. తనకి తప్ప మిగిలిన అందరికీ చక్కగా అన్నీ కంటికి కనబడుతున్నాయన్న నిజం కూడా కొన్ని క్షణాలైనా భరించలేని ఈ చీకటి గుడ్డివాడి బ్రతుకు గురించి ఒక్కసారైనా ఆగి ఆలోచించడానికి ఇష్టపడరు! లక్ష్యపెట్టరు! ఆసక్తి, ఓపిక ఉండి ఆలోచించాలే గాని సమస్తం వింతలే ఈ లోకంలో. ఈ మనిషి కన్నా వింత జంతువు మరొకటి లేదు. అతని మనస్తత్వం మీద కంప్లీట్ స్టడీ చేయటానికి, దానికి ఆ... ఒక్క కోసం ప్రయత్నం చెయ్యడానికి ఏమీ లేదు.

"ఒక విషయం అడగనీ. ఆ డాక్టర్ క్లాసు ... చే ... శ్వ" ... గా ... చేసి ... లేని డాక్టర్ ... ఆపరేషన్ చేయించుకోవటం, ... మిసెస్ రావ్. కాలు ... అతని ముఖం ఆ ... కనిపించలేదు.

తాళి కట్టిన భార్య సరదాలకి విలువ, గౌరవం ఇచ్చే స్థితిలో వాళ్ళు లేరు. ఈ దేశం భర్తలు పెళ్ళాం తన ... కోసం ... తో, లేక తలకాయ ... తేడా కనిపెట్టలేని మగాళ్ళు ... అలాంటి వాళ్ళ నోటి ... వింటాం — 'ఛత్ ... ', ' ... కట్టి పెడతావా?', ' ... '. అతను ... ఈ భావాలన్నిం టినీ కలిపి ముఖంలో చూపించి పుస్తకం ... చూస్తాడు ఆమె ... ఆమె ... ఆపేస్తే చాలు తన మగతనం ... అతగాడు. ఆమె ... ఆ ... లో అతనిపై ... గురించి ఆలోచనే రావటానికి. అది ... అని తట్టటానికి.

అసలు మగతనం అంటే ఏమిటి?

పెంటూ, షర్టూ వేసుకోటం కాదని తెలియజేస్తున్నారు ఆడవాళ్ళు, సంపాదించి పెళ్ళాం పిల్లల్ని పోషించటం కాదని ఋజువు చేశారు. మగాళ్ళతో సమానంగా ఉద్యోగాలు చేస్తున్న మహిళలు. పోనీ పిల్లల్ని పుట్టించటమా? ఆడది లేనిదే ఎక్కడ్నించి తీసుకొస్తాడు పిల్లల్ని? అంచేత ఆ క్రెడిట్ అతని కొక్కడికే కాదు! ఇక పోతే లింగాభే ... ఒక్కటే ... అతనికి నిదర్శనం అని ఋజువు ... నాడు, ... అంతకన్నా పెద్ద పొరపాటు మరొకటి లేదు!!

భార్యని కొత్త విశ్వాస ... మగతనం, ... మగవాడు ... పుస్తకం ... చూసి ... అత

సంత ... మగాడు ... ప్రకారం! ఆ కోపంకు ... మిస్టర్ రావ్. కాని అది నిజం కాదు.

మరింతకీ ఏది?

"ఈయన నా భర్త కావటమే నా అదృష్టం. ఇంతకుమించి నాకేం అక్కర్లేదు ఈ ప్రపంచంలో" అనుకుంటూ శ్రీమతి తృప్తిగా కాపురం చేసినప్పుడే ఆ భర్త మగతనం రాణించినట్లు. తాళికట్టి, హటాత్తుగా కన్నవారినుంచి, ప్రేమించిన వారి నుంచి దూరం చేసి కూడా తెచ్చినందుకు, తన ప్రేమతో అనురాగంతో లాలనతో, పాలనతో ఆమె వారి సంగతి మరిపించి "ఈయన చాలు, నా వాళ్ళెవ్వరూ ఇక అక్కర్లేదు" అనుకునేట్లు చేసిన వాడే అతను అసలు సిసలు మగవాడు. అదే మగతనం నిర్వచనం.

"ఆడదాన్ని తృప్తిపరచటం ఎలాంటి తరమయ్యే ... రచయితా?!" అని మగ పాఠకులు నా మీద జోకు వేసి నవ్వుకుంటారు. ఇది చదివి. నాకు తెలుసు ఆడదంటే కోరికల పుట్ట అని, ... లేకి

అంతం లేదని, ఆమె ... తప్ప ఇక ... విలువ ... ఇలాంటి అభిప్రాయాలు ... ఈ దేశ మగడి ... పాతుకుపోయి ఉన్నాయ్.

"... " అంటారు.

స్త్రీ ... లేదు. దాని తరమూ కాదు. ప్రేమతో భార్యల్ని కట్టేసిన మగాళ్ళు వెతికితే అక్కడక్కడ కనిపిస్తారు.

మనస్ఫూర్తిగా ... పెట్టి తెల్లి తలలో తురిమితే ఒంటి మీద ... చేతికిస్తుంది — నీ ... అంటే గనక వీటిని ... చేసుకోండి. జీవితాంతం చేస్తే మాత్రం ... తప్ప ఏమీ రావు! కాని అతని ప్రేమ నిజమైనది, నిండైనది అని ఆమెకి ... అతని ... ఆ ప్రేమంతా కుటుంబానికి ... గాని, ఆ ... అవి



పెట్టుబడి అవి గాని ఆమె కనిపిస్తే, నగలు ఇవ్వదు సరే కదా, దుమ్మెత్తి నెత్తిన పోసి ముఖాన ఉమ్మేస్తుంది!

తాగొచ్చిన మామ బలిహారితే కరిగిపోయి తన కొంగునున్న రూపాయి కళ్ళకిచ్చి కూర కూడా లేకుండా, కడుపులో కాళ్ళెట్టుకుని పస్తు పడుకునే కాంత లేదనుంది లేదు మన చుట్టూ? వాడి మీద జాలి కాదు ఆమెకి. ప్రేమ! అతని గుండెలో ఆమె నిండిపోయి ఉంది! ఆమెకి తెలుసు. అది ఒక్కటే చాలు ఆమెకి. అందుకే అతని బలహీనతని సైతం భరించగలుగుతుంది. తన స్వంత సుఖాన్ని త్యాగం చేయగలుగుతూంది. అతను చెడిపోవటం ఇష్టం లేకపోయినా మామని సంతోష పెట్టటమే ఆమె ధ్యేయం. ఆ మర్నాడు ఆ మామ పెళ్ళాం ప్రేమకి తలవంచి తీరాల్సిందే. ఆ మామ, పెళ్ళాం ప్రేమకి తల వంచి తీరాల్సిందే. పిత్తపరిగెలో, వత్తగుల్లలో, బొమ్మిడాయిలో— ఏవో ఒకటి తెచ్చి చక్కని కూర వండించుకుంటాడు. ఇద్దరూ తిని హాయిగా నిద్రపోతారు అన్నీ మర్చిపోయి. ఈ చదువుకున్న వారిలా అతనికి మాటలు రావు. కవిత్వం రాదు. కనీసం 'నేను నిన్ను ప్రేమిస్తున్నా'నని చెప్పటం కూడా రాదు. అతనిది మూగ ప్రేమ. ఈ చెప్పేవారికి చేయటం కాదు, ఆ చేసే మామకి చెప్పటం రాదు!

అందుకే ఆ అనాగరికుల్లో—చదువురాని మొద్దుల్లో ఉన్న సంస్కారం, సంతోషం, ప్రేమించగల శక్తి చదువుకున్న వాళ్ళలో అంతగా కనిపించవు. చాలా అరుదు. దీనికి చదువును దుయ్యబట్టినా, చదివే బడులే దీని క్కారణం అని దుయ్యబట్టినా, అది మరీ తప్పు!! తాను ఈ లోకంలో పడే కష్ట నష్టాలకి జన్మనిచ్చిన తల్లే కారణం అంటే ఎలా? అందుకే ఆయన చెప్పినట్లు గుడ్డిగా ఏ రచయిత రాసిందాన్నీ నమ్మేయకూడదు. స్వంత బుర్ర వాడాలి ఏదయినా పుస్తకం చదివేప్పుడు.

కల్మషం లేకుండా నిండు మనసులో అర్థాంగిని ప్రేమిస్తే ఆ భర్త ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు. "నమ్మిన వాడికి దేవుడు సమస్తం ఇస్తాడు" అన్నదాన్నయినా శంకించొచ్చు గాని "ప్రేమిస్తే భార్య సుఖపెడుతుంది" అన్నదాన్ని సందేహించ పనిలేదు. ఒక్కోచోట అలాంటి భర్తని సైతం మోసం చేసిన భార్య ఉండొచ్చు. ఆమె స్త్రీ జాతికి ప్రతినిధి కాదు. ముత్యాల్లాంటి బియ్యంలో మట్టిబెడ్డ ఉండొచ్చు. అక్కడక్కడా మట్టిబెడ్డలున్నాయి కదా అని బియ్యం బస్తాని మట్టి బస్తా అంటే ఏం సబబు? అందుకే జనరలైజ్ చేసి చూస్తే, విజన్ దెబ్బ తింటుంది. ఏవో నేత్రాంకుర చత్వారం వచ్చి బొమ్మలు వంకర టింకరగా, మసక మసగ్గా, నిజానికి పూర్తిగా భిన్నంగా కనిపిస్తాయి.

"నా కింకా కళ్ళు బాగానే కనిపిస్తున్నాయ్— గుడ్డోడిననుకున్నావా? చిన్న పిల్లాడి ననుకున్నావా?" కుర్చీలో కూర్చున్న కాసేపటికి తన బింగ మూతి నితెరిచాడు మిస్టర్ రావ్. అతను మెజారిటీ మగాళ్ళకి చెందిన రకం. సగటు మగాడిలా, మామూలు మొగుడిలా మాట్లాడేడు. ఇంతా చేస్తే, ఆమె చేసిన తప్పేమిటంటే 'నిదానంగా వెళ్దాం' అని సలహా ఇవ్వటం! దానికే ఆయన ఆత్మ గౌరవం చావు దెబ్బ తిన్నట్లు బాధపడి పోతున్నాడు రావు.

ఆమె మాట్లాడలేదు.

"ఇందాక చీకట్లో తడుముకుంటూ ఎవరిదో కాలు తగిలి బోర్లా పడబోయారు మీరు. అలాంటప్పుడు మూతి పళ్ళు కాస్త వూడొచ్చు; లేదా ఏ చెయ్యో కాలో పుటుక్కున విరిగి పోవచ్చు. ఆ తరవాత నానా అవస్థ...; లేద తిన్నగా వెళ్ళి ఏ అమ్మాయి ఒళ్ళోనో పడిపోవచ్చు కనిపించక. ఆ తరవాత ఆమె అన్నగాని, భర్త గాని, బాయ్ ఫ్రెండ్ గాని మీ బరతం పడుతూంటే, నేను ఎలా చూసి సహించగలను చెప్పండి. ఇష్టం లేక నిదానంగా వెళ్దాం అంటే అన్నాను. దానికే అంత విసుగుకు పడిపోతారా?" అన్నీ అనాల్సిన మాటలు. అయ్యగారికి మొదటే పౌరుషం ఆగ్రహం కాలేదా! ఇంకేం ఈ కొట్టుకుంటుంది?!

**Radio T. V. Audio**
6-months 6 hours daily from 11 a.m.—5 p.m.
**Refrigeration-Airconditioning**
4 months - 11 a.m.—5 p.m. 16 NOV
**SCOOTERS & AUTOS** 14 Weeks
Earn Handsomely. Knowledge of Science not essential Only professionally sound Technicians can venture into starting independently a Servicing Station or take up a rewarding career
dc **Datamatics corporation**
Liberty Bldgs., Bashirbagh, Hyd. 29.

క్లాసులు ప్రారంభమైనవి!
1980 ఫిబ్రవరి 23, 24 తేదీలలో
6 వ తరగతిలోనికి ప్రవేశ పరీక్షలు జరుగును
# సైనిక స్కూలు, కోరుకొండ (A. P.)
బాలుర వయస్సు 1980 జూలై 1 వ తేదీ నాటికి 10—12 సం. మధ్య నుండవలెను. డిఫెన్సులోని, ఎక్స్‌సర్వీసు వుద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు, మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కలవు.
కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి, చక్కటి హాస్టలు వసతితో పై పరీక్షకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నిక గన్న దక్షిణ భారత దేశము నందలి ప్రప్రథమ విద్యాసంస్థ.

ఫోన్: 22084



## శ్రీ విద్యా విహార్
విద్యా ... విద్యాసంస్థ
లలిత నంద నగర్, రింగురోడ్డు, గుంటూరు 6.
ప్రతి సంవత్సరము అత్యుత్తమ ఫలితాలకు, సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము. ఇంకనూ ఇతర కోర్సులు, నర్సరీ నుండి మెట్రిక్ వరకు కలవు.

# పాపం! పండ గొచ్చింది!!

పండ గొచ్చింది! పండ గొచ్చింది!!
పనులతో కాలం గడుపుతూ, ప్రాణాలను పదిలంగా
కాపాడుకుంటూ, ఎలాగో కాలం గడుపుతూ ఉంటే
ప్రాణాలను తియ్యడాని కొచ్చినట్టు
పండ గొచ్చింది! మళ్ళీ పండ గొచ్చింది!!
చలివేత, ఆకలివేత అవస్థపడుతూ
చింకిగుడ్డకోసం, గంజినీళ్ళకోసం మొహం వాచి చస్తుంటే
తల్లికారంతో జొన్నగటక తాగడానికి వీలులేక,
తల్లిలాంటి ఊళ్లే అలిగి ఊర్ధ్వలోకాలకి వెళ్ళి పోతూ ఉంటే,
కాసి నీళ్ళైనా అందించి, ఆదరించలేని పేదవాడి
బ్రతుకుని కళ్ళారా చూసి పోవడానికే
పండ గొచ్చింది! మళ్ళీ పండ గొచ్చింది!!
కూటికీ నీటికీ వాచి పోతూన్నా పట్టించుకోక
కులతత్వాల సంకెళ్ళలో నించి బయటపడక
అధికారం కోసం ఎన్నికల పేరుతో ఎగబాకుతూన్న
వెర్రి జనాన్ని చూసి పోవడానికే నేమో
పలుకరించే వాళ్ళు కరువయి పోయినా
పండ గొచ్చింది! మళ్ళీ పండ గొచ్చింది!!

- కొరసా అశోకవర్ధన్

అందుకే ఆమె ఏమీ మాట్లాడకుండా మౌనంగా కూర్చుంది.

ఆమె 'బోరు ఫీలవుతుంది' అని తెలియగానే మిస్టర్ రావ్ తన మగతనం ఏదో పెరిగినట్లు ఆనందపడిపోయాడు. ఆవిడకూ ఒక మనసుంది. ఆ మనసుకున్న 'బోరు' అతన్ని "ఛీ! బండముండా! మొండి ఘటం! మోటు ముఖం. ఆ రాక్షసుడు! డిక్టేటర్!" అని తిట్టే ఉంటుంది. అందుకే వా లెక్క ప్రకారం అతని మగతనం దెబ్బ తింది.

ట్రైలర్ జరుగుతూంది. ఇండియన్ న్యూస్ రివ్యూ చూపిస్తున్నారు. మిస్టర్ రావు కుర్చీలో అటూ ఇటూ మెదిలిపోతున్నాడు అసహనంగా.

"ఏమండీ! నల్లులున్నాయా ఎక్కువగా?" అతని ఇబ్బంది గమనించిన మిసెస్ రావు అడిగింది భర్తని.

"సినిమా హాళ్ళల్లో నల్లులు కరిచినా, దోమలు కుడుతూ చెవి దగ్గర గోల చేసినా ఈ రెండు రకాల ప్రాణులూ కలిసి మొత్తంమీద ఒక లీటరు రక్తం తాగేసినా భరించడం మన సినిమా ప్రేక్షకులు." తనెందుకు చికాకు పడుతున్నాడో చెప్పేడు రావు.

"ఎందుకటు అంత చికాకు?" సాధ్యమైనంత నెమ్మదిగా గుసగుస లాడినట్లు అడిగింది అతని భార్య.

అలా ఇబ్బంది కల్గించని ప్రశ్నలు భార్య వేస్తే ఇష్టం అతనికి. తను మాట్లాడాలి, ఆమె వినాలి. అంతే అతని క్కావల్సింది. అలాగే అవతలి ప్రాణి కూడా అనుకుంటుందని ఒక్కసారయినా అతనికి తట్టకపోవటం ఆమె దురదృష్టం.

"ఎందుకేమిటి? ఏముంటుందీ న్యూస్ రీల్లో?! నా చిన్నప్పటి నుంచీ చూస్తున్నాను. ఏమీ ఇంప్రూవ్‌మెంట్ లేదు. అప్పుడు పదవిలో ఉన్న ప్రధానమంత్రి వెండి తాపీతో ఎక్కడో శంకుస్థాపన రాయి పాతినట్లు, ఒక ఫారిన్ కంట్రీ వెళ్ళొచ్చినట్లు, సరైన డ్యూటీగాని, అధికారం గాని లేని రాష్ట్రపతి హిందువైతే తిరుపతి వెళ్ళి స్వామి వార్ని సందర్శించినట్లు, ముస్లిం అయితే ఈద్ నాటి నమాజులో ఆయన కూడా పాల్గొని ప్రార్థన చేసినట్లు, ఇంకా ఒక ముఖ్యమైన మనిషి ప్రాణి హఠాత్తుగా కన్నుమూసి తెరపటానికి నిరాకరించినట్లు, ఎండాకాలం అయితే బీటలు వారిన బీహారు నేలలు, వర్షాకాలం గనక అయితే వక్కాణి కంటికింపైన వరదనీటి సీనులు, మధ్యలో మసాలా లాగ అప్పుడప్పుడు స్ట్రైకులు, ఎన్నులు, బిల్డింగులు తగల బెట్టడాలు, రిపబ్లిక్ డే నాడు బిరుదులు, పతకాలు పొందిన వాళ్ళతో షేక్‌హేండులు, ప్రభుత్వం పెద్ద పెద్ద అంగ లేసుకుంటూ ముందుకు పోతోందన్లో అని బాకాలూ, ఎప్పుడూ అవే. ఏమీ కొత్తంటూ..." అతని మాటలు సడెన్‌గా ఆగిపోయాయి సౌండ్ బాక్స్ పాడయిపోయినట్లు. అతని ఫేవరిట్ స్టార్ కుమారి అవంతి నటించిన 'మొదటి రాత్రి' ప్రారంభం అయింది. అసలు సినిమా అంటే టైటిల్స్ కూడా వదిలి పెట్టడు మిస్టర్ రావ్— అంత పిచ్చి.

అంత ఎక్కువగా ఆనందింపచేస్తున్నందుకు హాలు వాళ్ళు అతని దగ్గర రెండు టిక్కెట్లకీ డబ్బులు వసూలు చేయాలి!

కెమేరా మూవ్ చేయు కుదురులేక, అదో స్పెషల్ ఎఫెక్ట్ అని అపోహ పడి, పూరికే ముందుకీ వెనక్కీ కదిపేస్తున్నాడు కెమేరాని.

"కళ్ళు పోతాయి ఇలాంటి ఫోటోగ్రఫీ చూస్తే" అనుకుని తల దించేసుకుంది మిసెస్ రావు. ఆమె భర్త న్యూస్ రీల్ మీద చేసిన లాంతాడు లాంటి వ్యాఖ్యానం ఆమెకి నచ్చలేదు.

"ఇది నాకొద్దు అన్నవాడు ఏం కావాలో చెప్పాలి. ఇది బోర్ అన్నవాడు ఏది బోర్ కాదో చెప్పాలి. పాత రోత అని గోలచేసే బదులు ఓపికుంటే, దమ్ములుంటే ఆ కొత్త ఏమిటో, ఎలా ఉండాలో క్లియర్‌గా సజెస్ట్ చేయాలి. ఆల్టర్నేటివ్ చూపించగలిగే చేవలేని వాళ్ళకి పూరికే విమర్శించే హక్కు లేదు. ఈయన మాట్లాడినదాంట్లో అంతా విమర్శే గాని, సూచన కనిపించ లేదు" అనుకుంది తన మనసులో.

భర్తకంటే భార్య తెలివైనదై ఉండటం కనీసం నూటికి ఏభై జంటల్లో నయినా నిజం. వాళ్ళంతా మిసెస్ రావ్ లాగా తమ జ్ఞానాన్ని మనసులోనే దాచుకుని, పైకి మొగాళ్ళను ఎడ్మైర్ చేస్తున్నట్లు నటిస్తూ కాపురాలు చేస్తున్నారు. లేకపోతే ఆ భర్తలు కాపురాలు వదిలి పారిపోతారు దూరంగా. లేదా పెళ్ళాల్ని తరిమేస్తారు. కలిసి మాత్రం ఉండటం దుర్లభం వాళ్ళకి. తమ ఆధిక్యం పైపై కోటింగ్ అని తెలిసిన వాడు ఆ పెళ్ళాన్ని భరించ లేడు. ఆ మొగాళ్ళు- సహించ గలిగిన సామర్థ్యమే ఉండి ఉంటే అసలీ ఏభై శాతంలోనే ఉండి ఉండరు!!

అసలు సినిమా ప్రారంభం అయింది ఒక పాటతో. కెమేరామాన్ అలిసి పోయినట్లున్నాడు. కెమేరా స్టెడీ అయింది. తెరమీద బొమ్మలు చక్కగా కన్పిస్తున్నాయి. "హమ్మయ్య!" అనుకుంటూ తల ఎత్తింది మిసెస్ రావ్.

అతని ఫేవరిట్ హీరోయిన్ తెరపైన పాట పాడుతూ, పొలం గట్ల మీద గంతులేస్తూ కనిపించగానే మిస్టర్ రావు రన్నింగ్ కామెంట్రీ మొదలు పెట్టాడు.

"ఆ కళ్ళు చూడు, డియర్! అంత మిలమిల లాడుతూ తళతళా మెరిసే కళ్ళు ఇంకెక్కడా చూడలేం. అవుంటే చాలు ఈ జన్మకి అనిపిస్తుంది" అన్నాడు పారవశ్యంతో.

ఆమె మాట్లాడలేదు.

"మాట్లాడవేం? అసూయా?!"

"నాకెందుకు అసూయ?" ఈ సారి జవాబు చెప్పింది.

"అసూయ ముందు, ఆడవాళ్ళు వెనక పుట్టారంటారు—నిజమే సుమా! ఆమె అందంగా ఉంది కాబట్టి పొగుడుతున్నాను. కనీసం అవుననటానికే నీ మనసొప్పటం లేదు. దీని క్కారణం నీ ఆడ బుద్ధే."

అతని మాటలకి, హేస్టీ కంక్లూజన్స్‌కి మిసెస్ రావు మనసు గాయపడింది. ఆమె సరైన జవాబు చెప్పగలదు. కాని భర్తని ధిక్కరించి ఒప్పించటం ఇష్టంలేక మాట్లాడలేదు. ఇదేమీ గ్రహించని రావు తన ధోరణిలో తను ఆ తెరమీద సుందరిని పొగుడుతూనే ఉన్నాడు అనుకపిలా, ఉద్రేకాలా, పిచ్చి 'ఫేన్'లా!!

అతన్ని మరిపించే దృశ్యం వచ్చింది తెర మీదికి. అతని ప్రియాతి ప్రియమైన తార స్విమ్మింగ్ డ్రెస్ వేసుకుని తెరమీద ఒయ్యారాలొలక బోస్తూంది. ఆమె కున్న ఆస్తిలో అరటి బోదెల్లాంటి తొడలు ముఖ్యమయినవని అటు సినిమా తీసేవాళ్ళకీ, ఇటు చూసే వాళ్ళకీ తెలుసు. అందుకే ఆమె నటించిన ప్రతి సినిమాలోనూ ఆ దుస్తుల్లో అంగ ప్రదర్శన తప్పనిసరిగా ఉండి తీరుతుంది.

'ఎందుకొచ్చానా ఇలాంటి సినిమాకి' అనుకుంది మిసెస్ రావు మనసులో చికాగ్గా.

అవతల చెత్త సీన్లు, ఇవతల ఆయన గారి వెర్రి తన్మయత్వం—రెండూ కలిసి బాధించాయి ఆమెని.

కళ్ళు మూసుకున్న మిసెస్ రావుకి ఏవో పాత జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. ఆ సినిమా చూడటం కన్నా వాటిని పరామర్శించటమే నయం అనుకుని 'గతం' గ్రంథంలోని పుటల్ని తిరగ వేయ సాగింది.

ఆ రోజు లీలా మహల్లో ఏదో హిందీ సినిమా.

''డార్లింగ్!... ఆ నవ్వు చూడు ఎంత అందంగా ఉందో. ముత్యాల్లాంటి పళ్ళు, నవ్వుతూంటే ఆ ముఖం నిండా దివ్యమైన కాంతి— ఆ అందం ముందు ఈ ప్రపంచం అంతా బలాదూర్. హేట్స్ ఆఫ్ టు హర్. గ్రేట్ బ్యూటీ!'' ఆయన మాట లవి. తను 'ఊఁ' అంది ఆయన్ని తృప్తిపరచడానికి.

ఒక్క ఆడదాని అందం ముందు ఇంత పెద్ద ప్రపంచం బలాదూర్ అంటే ఎంత పెద్ద జోక్!

'బాగుంది' అనటం వేరు. 'అబ్బ, ఎంత బాగుంది' అని లొట్టలు వేయటం, అదే పనిగా పొగడటం వేరు. మొదటి మాట మెచ్చుకున్నట్లు, రెండోది పిచ్చిపట్టినట్లు అనిపిస్తాయి.

ఆయన ఆనందం పోగొట్టటం పెద్ద కష్టమైన పని కాదు తనకి. 'ఏమో! అవి అసలు పళ్ళో, కట్టుడు పళ్ళో' అంటే సరి!

'తెరమీద అలా ఎట్రాక్టివ్‌గా కనిపించినా బయట మామూలుగా అంత అందంగా ఉంటుందని గ్యారంటీ ఏమిటి? మీరూ, నేనూ చూడలేదు కదా బయట ఆమెని. వాళ్ళవి ఫొటోజెనిక్ ఫేసెస్. తెరమీద కనిపించినంత అందంగా ఉండరు కోటింగ్ తీసేస్తే' అనొచ్చు.

కాని అవేమీ అనలేదు తను.

మరో రోజు లక్ష్మీలో తెలుగు సినిమా.

మళ్ళీ ఆయనే! మళ్ళీ మామూలే!!

''ఆ కళ్ళు చూడు ఎంత బాగున్నాయో—ఆమె గనక కన్నార్పి చూస్తే ఎంతటి మగాడైనా కరిగి కాళ్ళ దగ్గర వాలిపోవాల్సిందే. గుండెల్లోంచి దూసుకు పోతున్నట్లు లేవూ ఆ కోర చూపులు?! ఎన్ని చెప్పు, ఈ రోజు ఆ తారని మించిన తారలేరు తెలుగు ఫీల్డులో....'' ఇంకా ఎన్నో పొగడ్తలు.

ఆమె మంచి నటి అంటే తనూ ఒప్పుకునేది— అది నిజం కాబట్టి.

''ఆ మధ్య మా అందాల తార మేకప్ వేసుకోకుండా నటించింది ఒక సినిమాలో. అందులో చూడాలి ఆవిడ గారి అందచందాలు!! చూడలేక పోయాం ఆ ముఖం. కొండలంత మొటిమలు, లోతైన గోతులు'' అని అంటే అయ్యగారికి కోరెత్తకపోదు. అయినా తనేమీ మాట్లాడలేదు.

అదే ఆయనకీ, తనకీ తేడా. తనకి తోచిందే కరెక్టనుకొని ఘంటా పథంగా చెప్పటం ఆయన అలవాటు. కరెక్టు పాయింట్లు తెల్సినా ఆయన్ని నొప్పించటం ఇష్టం లేక మౌనంగా ఉండటం తన అలవాటు. ఒకవేళ అందుచేతనే తన్ని మరీ దద్దమ్మగా చూస్తున్నారేమో ఈయన?!

కట్టుకున్న ఆడదాని ముందు పరాయి స్త్రీని అంత అతిగా పొగడటం ఆమెని నొప్పించటమేనని తట్టటం లేదేమో ఆయనకి? కొంతవరకు ఫరవాలేదు. ఆ తరవాత భర్త మితిమీరి మరో స్త్రీని అదే పనిగా పొగడటం తట్టుకోలేదు ఎంతటి భార్య అయినా. అది ఆమె తప్పుకాదు, ఆమె మనస్తత్వానికి మచ్చా కాదు. అది అతి సహజం, న్యాయం, సబబు.

ఆ రోజు ప్లాజాలో ఇంగ్లీషు సినిమా కెళ్ళాం.

ఈసారి అన్నీ 'ఏ' సర్టిఫికెట్ పొగడ్తలే ఈయన నోట్లోంచి గొడ్లు కాసుకునే కుర్రాడి బూతు మాటలు నయం అనిపించిందప్పుడు తనకి.

''అల్ట్రా... పెదాలు కిస్ చేయటానికి ఎంత బాగుంటాయో తెలుసా? ఆ షేప్‌లో లిప్స్ చలా అరుదుగా కనిపిస్తాయి. మన వాళ్ళ పెదాలు బండగా దిబ్బల్లా ఉంటాయి. అసలు...దాని అణువణువూ సెక్స్ మయం. ఆ నడుం...'' ఆ రోజు ఆయ మాటలు నిజంగా రోత పుట్టించాయి తనకి.

'మీరు చూసొచ్చారా? ఇంగ్లండులోనో, ఇటలీలోనో పుట్టి పెరిగినట్లు మాట్లాడకండి. ఆ తెల్లవాళ్ళకి ఇండియన్ గర్ల్స్ అంటే వెర్రి మోజు. మీలాంటి వాళ్ళకి ఆ వెలిసిపోయిన ఆడాళ్ళంటే పిచ్చి. అసలు సెక్స్ అంటే ఏమిటో, ఎక్కడుందో, ఎలా అనుభవించాలో మీకూ తెలియదు. వాళ్ళకీ తెలియదు. తెలిస్తే ఉన్న చోటే అనుభవించ గలిగి ఉండేవాళ్ళు. మీ చూపులు ఆ దూరపు కొండల వైపు పోవు' అని తనకి తట్టిందల్లా పైకి అనేసి ఉంటే తనకీ పుస్తెల్తాడు మిగిలి ఉండక పోనూ. అందుకే ఎప్పటిలాగే భరించింది.


ఇంకోసారి మరో హిందీ సినిమాలో మగ రాయుడి లాగా, కొజ్జాలాగా నటించిన... మన్‌ని హంసతో పోల్చిన ఆయన టేస్ట్‌ని ఏమనాలో తోచలేదు తనకి!!

అందుకే ఆయనతో సినిమాలకి వెళ్ళటం ఇష్టం ఉండదు తనకి. అంతకన్నా పక్కింటి బామ్మగారితో వెళ్ళి 'ఆంజనేయ యుద్ధం', 'లవకుశ' లాంటివి చూడటం నయం, ఇష్టం తనకి ఎంత వద్దనా ప్రతీ శనివారం ఏదో ఒక సినిమాకి లేవదీస్తారు.

ఇంకోసారి ఇంకో తెలుగు సినిమా

మళ్ళీ హిందీ సినిమా మళ్ళీ ఇంగ్లీషు సినిమా, మళ్ళీ

రేడియో ఇంజనీరింగు



విశ్రాంతి సమయములందు మీ ఇంటి యందుండే రేడియోను తయారు చేయ తెలుగులోనే నేర్చి, నెలకు రూ 300/-లను సంపాదించుటకు ఒక రూపాయి M-O చేసి మా PRINTED PROSPECTUS ను పొందండి

Nandagopal Radio Home
(GOVT. REGD.)
29, KAPPAL POLU CHETTY STREET
MADRAS-600021.

కలం - స్నేహం

వివిధ ప్రాంతాలలో వున్న యువతీ యువకుల పరిచయాలకోసం అన్వేషిస్తున్నారా?

మీ అభిరుచికి తగిన మిత్రులను పొందాలనుకుంటే 45 పై. స్టాంప్సు పంపుతూ మాకు వ్రాయండి

రాయల్ పెన్ ఫ్రెండ్స్ క్లబ్
పోస్టు బాక్సు నెం. 22
తిరుపతి— 517 501 (ఎ. పి.)

ఉచితం! ఉచితం !!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O. Katri Sarai (GAYA)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



నరముల బలహీనత
కామెపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్టు ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్ర వ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి

డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్టు కడివద్ద, తెనాలి.

బ్రాంచి 26, వార్బోగ్ రోడ్, మద్రాసు—17

# మంచి పుస్తకాలు

1. జీవితరహస్యాలు:- దివ్యకామసూత్రాలు. రూ. 5
2. యువతి:- దాంపత్యరహస్యాలు. రూ. 5
3. సంతానము:- గర్భనిరోధ మార్గాలు. రూ. 5
4. చేతిపనులు:- సంపాదన మార్గాలు. రూ. 5
5. అద్భుతహాస్యకథలు:- నవ్వటానికి. రూ. 5
6. రసికస్త్రీయకథలు:- శృంగార-హాస్యం. రూ. 5
7. మానవస్వప్నఫలితాలు:- స్వప్నాలడిక్షనరీ. రూ. 5
8. మానసికశక్తులు:- అన్ని అద్భుతవరాలతో. రూ. 5
9. మంత్రశక్తి:- వివిధసాధనరహస్యాలు. రూ. 5
10. ఏదువైద్యవిధానాలు:- అన్నిరోగాలకువివిధమందులు. రూ. 16
11. ఆహారవైద్యము:- ప్రకృతిఆహారమార్గాలు. రూ. 10
12. మూలికావైద్యము:- అందరికితెలిసినమొక్కలతో. రూ. 10
13. దైవదర్శిని:- బాధలవిముక్తికిదైవరహస్యాలు. రూ. 10
14. వ్యవహారదర్శిని:- నిత్యవ్యవహారవిధానబోధిని. రూ. 10

రూ. 20. ఆపైవిలువ ఆర్డర్లకు వి. పి. పోష్టుఖర్చులు ఉచితం అంతకన్నా తక్కువ ఆర్డర్లకు పోష్టేజి రూ. 4 అదనం
దేశసేవ ప్రచురణాలు
5/3 ఆర్.టి. పంజాగుట్టకాలని, హైదరాబాదు-4






తయారుచేయువారు:
శ్రీ గోల్డు కవరింగ్ వర్క్సు Regd
P.B.No. 35, శ్రీమహల్, మచిలీపట్నం. A.P

* మా సేలు బ్రాంచీలు *

1. పట్టాభి మార్కెట్. మచిలీపట్నం
2. శేషయ్య వీధి. విజయవాడ-1
3. ట్రంకు రోడ్డు. నెల్లూరు
4. టి.కార్ స్ట్రీట్. తిరుపతి
5. గాంధీ రోడ్డు. తిరుపతి
6. సుభాష్ రోడ్డు. అనంతపురం
7. ఎవెన్యూ రోడ్డు. బెంగుళూరు
8. గాంధీ బజారు. బెంగుళూరు
9. గాంధీ బజారు. షిమోగా
10. మునిసిపల్ మార్కెట్. కర్నూలు
11. జయంతి బిల్డింగ్స్. బెంగుళూరు
12. మద్రాసు రోడ్డు. కడప
13. రామకోయిల్ స్ట్రీట్. చిత్తూరు



ఉచితం! ఉచితం!!

## తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

**Bharat Ayurvedashram,**
**P.O. Katri Sarai (GAYA)**


మళ్ళీ . . . . .''

''బయటికొస్తావా?'' మిస్టర్ రావ్ పలకరింపుతో 'గతం పుస్తక పుటల్ని తిరిగేయటం ఆపాల్సొచ్చింది మిసెస్ రావ్.

ఇంటర్వెల్ ఇచ్చారు. లైట్లన్నీ వెలుగుతున్నాయి.

''మీరు వెళ్ళి రండి. నే నిక్కడ కూర్చుంటాను'' అంది.

''ఒ. కె. కూల్ డ్రింక్ గాని, పొటేటో చిప్స్ గాని తీసుకు రమ్మంటావా?''

''ఏమీ వద్దు మీరు వెళ్ళి తాగి రండి. మీ క్కావాలంటే తెచ్చుకోండి చిప్స్.''

*   *   *   *

''ఏజ్ రమా క్రికెట్'' అంటూ ఋజాల నొకసారి ఎగరేసి బయటికెళ్ళిపోయాడు రావ్. ఆమెకి కాలేజీలో చదువుకున్న షేక్స్పియర్ డ్రామా గుర్తొచ్చింది. అతను 'ఏ ఇష్టం' అని ఇంగ్లీషులో అనగానే.

అలా చిన్నపిల్లల్లాగా, అప్పటివరకూ ఉపవాసం చేస్తున్న వాళ్ళ లాగా, ఇక ఆకలికి ఆగలేని వాళ్ళలాగా హాల్లో తిండి తినటం ఆమెకి నచ్చదు.

ఏదో గిటార్ మ్యూజిక్ రికార్డు చక్కని సంగీతాన్ని వినిపిస్తున్నా మిసెస్ రావు మాత్రం తన ఆలోచనలతో బిజీగా ఉంది. కళ్ళు మూసుకుంది. కుర్చీలో వెనక్కి జారగిలబడి కూర్చుంది. అలా అయిదు నిముషాలు గడిపి కళ్ళు తెరిచింది. ఆమె ముఖం నిర్మలంగా తయారయింది. అందులో ఏదో క్రొత్త నిశ్చయం క్లియర్‌గా కనిపిస్తుంది స్టడీ చేయగలిగిన వాళ్ళకి.

అంతలో మిస్టర్ రావ్ వచ్చి కూర్చున్నాడు. జేబురుమాలులో మూట కట్టి స్మగుల్ చేశాడు లోపలికి ఒక చిప్స్ పేకెట్? గేట్లో వాడుచూస్తే కనక తేనివ్వడు! లైట్లార్పగానే తినటం ప్రారంభించాడు, ఎవరూ చూడరనే ధైర్యంతో. అంత ఇష్టమైనప్పుడు భయం ఎందుకు? ఎవరో ఏదో అనుకోటాన్నెందుకు పట్టించుకోవాలి?

మళ్ళీ చీకటి.

ఇంకో నిముషంలో సినిమా, రెండో భాగం మొదలయింది తెరమీద.

''ఏమండీ!'' గారం పోతున్నట్లు పిల్చింది ఆమె.

''ఊ'' అన్నాడు రావు.

''ఈ సినిమా నాకు చాలా బాగా నచ్చింది.'' అంతవరకు జరిగిన కదేమిటో తెలియని మిసెస్ రావు మాటలివి!

''నే చెబితే విన్నావేంటి? చెత్త సినిమా, వద్దు అని గోల చేశావ్. ఇప్పుడు బ్రహ్మాండం అంటున్నావ్.'' చీకట్లో ఎవరికీ కనిపించకపోయినా కాలరెగరేసే ఉంటాడు రావ్, 'నా సెలెక్షన్ అంటే ఏమనుకున్నావ్? మజాకా? అనుకుంటూ!!

''ఎందుకో తెలుసా?''

''ఎందుకట అని మళ్ళీ పీనడగాలేంటి? ఎందుకు నచ్చిందో ఒక ముక్కలో చెబితేపోలా? ఒక మాటలో చెబితే పోయేదాన్ని పది మాటల్లో విలంబితే పంచ మాటల్లో చెప్పేవాళ్ళనేగా ఆడాళ్ళంటారు!''

అతన్ని అలా అదిలేస్తే, 'ఆడవాళ్ళు' అన్న పదానికి పంగలాడి ఇప్పుడు నిర్వచనాలిచ్చే ప్రమాదం కనిపించింది ఆమెకి. అందుకే అసలు సంగతి బయట పెట్టింది.

''ఈ సినిమాలో రా... వు ఎంత అందంగా ఉన్నాడండీ? అందుకే నా కంత బాగా నచ్చింది కథంటూ లేకపోయినా, పాటలు తలపోటు తెప్పిస్తున్నా, ఇది వెళ్ళిపోయేలోగా మరోసారి చూడాలి.''

''రా...వు వయసెంతో తెలుసా అసలు నీకు? ముసలతన్ని పట్టుకుని అందగాడని పొగుడుతున్నావ్?'' అని నవ్వు అతనికే కృత్రిమంగా వినిపించింది.

''మాటల్లో మీరే చెప్పేరు ఏభై నాలుగో ఏంటోనని. ఆ వయసులో అలా ఉన్నాడంటే మీ వయసులో ఎంత మిసమిసలాడి పోయి ఉంటాడో! నిజంగానే కృష్ణుడిలా చెలామణి ఉండాలి అతని కున్న అందానికి, ఆకర్షణకి. చిన్ని కళ్ళయినా, మెరిసిపోయే కొంటె చూపులు, సంపెంగి రేకలా, కొనదేరిన చక్కని ముక్కు, ముద్దొచ్చే ఆ కోలగడ్డం, విశాలమైన ఫాలభాగం, ఏ వేషానికైనా చక్కగా అమిరే నిండైన విగ్రహం....'' ఆమె వర్ణించటం పూర్తయ్యేవరకూ ఆగలేకపోయాడు మిస్టర్ రావ్.

''ఈ సినిమాతీసిన వాళ్ళు నిన్ను ప్రచారానికి పంపలేదు కదా?! ఆయన గారి కున్న అభిమాన సంఘాలే ఇంతగా పొగడలేదెప్పుడూ?''అసహనాన్ని దాచుకోలేక పోయాడు రావు.


ఆ మాట కొస్తే ఈ డైలాగులు ఆమె ఎన్నోసార్లు!, ఇంకా చెప్పాలంటే సినిమాకెళ్ళిన ప్రతిసారీ అతని మీద వాడొచ్చు. అలా అని అతనికి తట్టలేదు ఆ క్షణంలో కూడా! చూపుడు వేలుతో ఒకర్ని చూపిస్తే మగాడు పేళ్ళు తన్ని చూపెడతారని తెలియని వారిలో రావు ఒకడు.

''ఇందులో ప్రచారం ఏం ఉందండీ? ఉన్న మాటే అన్నాను, తప్పా? ఈ రోజుల్లో మంచి వయసులో ఉన్న కుర్రవాళ్ళ కన్నా ఎన్నోరెట్లు అందగాడతను. వయసెంతయితేనేం? చక్కని పర్సనాలిటీ ఉంది కాబట్టి బాగున్నాడన్నాను.'' ఆమె అంచనా ప్రకారం అతనిలో రియాక్షన్ వస్తుందని గమనించిన మిసెస్ రావు తెగేసినట్లు చెప్పింది నిర్భయంగా.

ఈసారి అతను తన వంక ఎగాదిగా చూసుకున్నాడు. స్వంత పర్సనాలిటీని తనిఖీ చేసుకున్నాడు మొదటిసారిగా!

'అయిదడుగుల నాలుగంగుళాలే మీరు! ఏం పర్సనాలిటీ ఉంది మీకు? మీ బొజ్జ మీరనాసూ అతని పచ్చని చాయలో సగం అయినా లేదు మీకు. కాలేజీ కుర్రాళ్ళు పోకిల్లారాయుళ్ళే అతని పక్కనే వెలవెలపోతారంటే గుమాస్తా గిరీలో మగ్గిపోతున్న మీరు ఒక లెక్కా!' పాపం ఆ మాటలు ఆమెవి కాదు. ఆమె అంటున్నట్టు అత వను కున్నాడు లోలోపల!!

ఎప్పుడూ అలా మాట్లాడని శ్రీమతి కొత్తగా




మాట్లాడుతుంటే తట్టుకోలేకపోయాడు రావు. ఆమె హృదయంలో ఏదో విష బీజం నాటుకుందని భయపడిపోయాడు. మొగ్గలోనే ఆ పీడమొక్కని విరిచేయాలని నిశ్చయించుకున్నాడు. తన ఆధిక్యతని ఆదే క్షణంలో కనుక నిరూపించుకోకపోతే ఆమె శాశ్వతంగా లోకువ కట్టేస్తుందని హడలి పోయాడు కూడా.

"చూడు డియర్! అదంతా తెరమీద సొగసే. వాకిరేవు బానంత బొజ్జ. కారు డిక్కీ అంత మొత్త ఉన్నాయతనికి. ఫొటోగ్రఫీ సహాయంతో వాటిని కప్పి అందంగా చూపిస్తున్నారు అందుకే ఆ బొజ్జ కనిపించకుండడం కోసం షర్టుపై గుండీలు పెట్టడు. లేదా కోటు వేసేస్తాడు. తలకీ ఖరీదైన అందమైన విగ్గు తగిలించుకుంటాడు. మేకప్‌వాడు ఒళ్ళంతా ఆ ముఖంతో కుస్తీపట్టి, అంగుళం దళసర్ని మెత్తుతాడు కోటింగ్. ఇన్ని చేసినా 'క్లోజప్'లో చూడలేం. ఓ సారి ఔట్‌డోర్ షూటింగ్‌లో చాలా దగ్గర్నించి చూశాను. పెద్ద హైటూ కాదు మనిషి. అన్నలేమీ బాగోడు బయట."

తెరమీద తప్ప ఆసలెప్పుడూ ఆ హీరోని బయట చూడలేదు రావు. అవసరార్థం, కేసుకి బలం కోసం, పాయింట్‌కి ఎంఫసిస్ కోసం ఒక పిచ్చి అబద్ధం ఆడేవాడు. ఆమె మనసులో చేరిన ఆ హీరోపటం నిండా మసిపులిమితే గాని తనకి సరైన స్థానం ఉండదని అతని అంచనా. అందుకే సాధ్యమైనంత అసహ్యంగా మాట్లాడేడు నిజానికి అందగాడైన ఆ హీరో రా...వు గురించి.

"అయితే మంచి కెమెరా మేన్ తీస్తే మీరూ అలాగే, అంత అందంగానూ కనిపిస్తారా తెరమీ ?"

ఆమె ప్రశ్నకి కుదేలయిపోయాడు రావు. జవాబు చెప్పలేకపోయాడు. ఒక క్షణం కట్టెలా బిగిసి పోయాడు. ఓ పక్క కట్టుకున్న ఇల్లాలు పరాయి మగాడ్ని తెగిడచి పొగడటం, మరో పక్క తన అందచందాల్ని సవాలు చేయడం, రెండూ కలిసి అతని ఓకల్ కార్డ్స్‌ని తెంపేశాయి. అతని గొంతు మూగబోయింది.

అతని మౌనంలోని అర్థం ఆమెకి తెలుసు.

కాస్సేపు ఎవ్వరూ మాట్లాడలేదు. అంతలో సినిమా అయిపోవచ్చింది.

ఏ తెలుగు సినిమా లోనయినా ఆఖరి రెండు రీళ్ళూ ఒక్కటే — ఫైటింగ్! జానపదం అయితే కత్తియుద్ధాలు, సాంఘికం అయితే డిష్యూం, డిష్యూంలానూ!!

వందలమంది జనాన్ని సినిమా హీరో ఒక్కడే చితకతన్నేయటం ప్రపంచ వింతల్లో చేర్చదగింది. 'ఆ సీను పెట్టకపోతే డబ్బులు రావు' అంటారు డైరెక్టర్స్. నిజమే అనిపిస్తుంది. అలాంటి సినిమాలే శతదినోత్సవాలూ, రజతోత్సవాలూ జరుపుకుంటున్నాయి ఊళ్ళో. నిజంగా అసలైన సినిమా లైన సరుకున్న సినిమా రెండోవారం వాల్‌పోస్టర్ అంటించే అవసరం లేకుండానే వెనక్కిపోతుంది.

తెరమీద హీరో ఒక ఇరవై అంతస్తుల మేడ పిట్టగోడమీద పడుకుని ఒంటి చేత్తో దెబ్బలాడుతున్నాడు విలన్తో. ఒక చేత్తో కిందికి పడిపోతున్న హీరోయిన్ని పట్టుకుని!!

"అబ్బ ఎంత ధైర్యమండీ రా...వుకి! అలా ఫైట్ చేస్తుంటే ఇక్కడ కూర్చుని చూస్తున్న నాకే భయంగా ఉంది! నిజంగా అతనేనండీ హీరో అంటే..."

కైజారుతో ఛాతీ నిండా పదేపదే పొడుస్తున్నంత బాధగా ఉంది రావుకి ఆమె మాటలు వింటుంటే.

"అదంతా డూప్. అతని బదులు మరొకతన్ని పెట్టి ముఖం కనిపించకుండా తీస్తారు. దగ్గరగా తీసినప్పుడు రా.... వుని పెట్టి స్టూడియోలో చిన్న గోడ ఎక్కించి తీస్తారు. రెంటిని కల్పి చూపిస్తారు. పళ్ళు గిట్ట కరిచి, హీరోయిన్ని పట్టుకున్నట్లు పోజు పెట్టటమే అతను చేసేది. అందులో ధైర్యం ఏమిటి? సాహసం ఏమిటి నా పిండాకూడు!!"

అతనిలో సహనం పూర్తిగా అడుగంటిందని ఆమెకి అర్థం అయిపోయింది.

"ఏమైనా చెప్పండి కాని..."

"చెప్పేదేం లేదు గాని ఇక లేవండి. సినిమా అయిపోయింది. మీ హీరో గెలవటం, హీరోయిన్ని పెళ్ళి, గ్రూపు ఫోటో అన్నీ మామూలేగా. ఏం చూస్తాం పద పోదాం. శుభం చూపించాక వెళ్ళలేం ఆ తోపులాటలో' అంటూనే లేచి నిలబడ్డాడు మిస్టర్ రావు.

'ఆగండి ఇప్పుడే ఇంటరెస్టింగ్‌గా ఉంది నాకు. ఒక ఐదు నిముషాలు ఆలస్యంగా వెళ్తే మాత్రం కొంపలేం మునుగుతాయి. ఇంటి దగ్గరేగా" అతని చెయ్యి పట్టుకుని గుంజి మరీ కూర్చోబెట్టింది అలాంటి సినిమాలన్నా, ఫైటింగులన్నా ఆ హీరో అన్నా అసలు గిట్టని మిసెస్ రావ్!

ముళ్ళమీద కూర్చున్నట్లు కూర్చున్నాడు ఆ అయిదు నిముషాలూ అతని ఫేవరిట్ హీరోయిన్ తెరమీద ఉన్నా తలవంచుకున్నాడు మిసెస్ రావుకి ఉబికి వస్తున్న నవ్వు ఆపుకోవటం కాస్త కష్టం అయింది. అతన్ని ఆ కాస్సేపు అలా బాధ పెట్టినందుకు ఆమె మనసు నొచ్చుకుంది. అంత ఇష్టం అతనంటే ఆ శ్రీమతికి ఎదరుంది రా..వు వాచ్చి ఎదురుగా నిలబడినా మిస్టర్ రావుఎక్కువ ఆమెకి. చిన్న చిన్న వీక్‌నెస్‌లున్నా అతనూ మంచి భర్త. అది ఆమెకి బాగా తెలుసు.

సినిమా అయిపోగానే రిక్షాలో ఇంటికి చేరేరు ఆ దంపతులు. ఆ రాత్రి అతని ఎర్ర నిండా ఆలోచనలే.

ఆ తరవాత ఎన్నోసార్లు ఎన్నో సినిమాలకెళ్ళారు ఆ జంట. ఒక్కసారి కూడా ఆడతారల అందచందాల గురించి వర్ణించలేదు మిస్టర్ రావు!!

అతని రోగానికి సరైన మందు వేసింది అతని తెలివైన శ్రీమతి. ఒకవేళ అతని రోగం తిరగబెట్టినా నో ప్రాబ్లెమ్ — సరైన మందు ఆమెకి తెలిసిపోయిందిగా!! ✻

# పౌష్యలక్ష్మి

పౌష్యలక్ష్మి వస్తూంది
ప్రకృతి పులకించి
పచ్చదనం పందిళ్ళు వేయుగా
పరవశించి పోతూ
పరుగు రుగున వస్తూంది.
మమత లొట్టి పోయి
మందకొడై పోయిన
మానవ జీవితాల లో
ఆశల జండాలు పాతాలని
చురుకుగా సాగుతున్న
పగటి కాంతిని వెంట బెట్టుకుని
పరవశించిపోతూ వస్తూంది
మనసున్న మానవుల్లారా
మాటలు కట్టిన మమతలు విప్పండి
పౌష్యలక్ష్మిని పలకరించ డి
పచ్చదనం వెచ్చగా కప్పుకోండి.

- డా. వాసా ప్రభావతి